

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

# పోరాటయోధుడికి వందనం






- ◆ టీడీపీ కార్యకర్త శేషగిరిరావు మృతి
- ◆ బాధాకరమన్న చంద్రబాబు, లోకేష్
- ◆ పార్టీ అండగా ఉంటుందని భరోసా

*గత ఎన్నికల్లో మాచర్ల పాల్వాయి గేటు పోలింగ్ బూత్‌లో నాటి వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి చేసిన రచ్చ తెలిసే ఉంటుంది. ఈవీఎంలను ధ్వంసం చేస్తున్న ఆయనను టీడీపీ కార్యకర్త, పాల్వాయిగేట్‌కు చెందిన నంబూరి శేషగిరిరావు అడ్డుకుని ప్రతిఘటించారు. అప్పట్లో ఆ వీడియో వైరల్ అయింది. కాగా ఆదివారం శేషగిరిరావు గుండెపోటుతో మృతిచెందారు. దీనిపై ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేష్ స్పందించారు. పోరాటయోధుడిని కోల్పోవడం బాధాకరం. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.*

3



→ *నాటి వైసీపీ దాడిలో గాయపడిన శేషగిరిరావు(ఫైల్)*


# కర్మయోగిలో ఏపీకి మొదటి స్థానం

- ❑ ఆరు నెలల్లోనే ప్రగతి పథం
- ❑ సీఎం చంద్రబాబు దూరదృష్టి ఫలితం
- ❑ పాలన వేగవంతంలో మార్గదర్శకం
- ❑ ఉద్యోగులకు డిజిటల్ శిక్షణలో ముందంజ

*పరిపాలనలో ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్య, వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఐజీవో టీ కర్మయోగి పేరిట ప్రారంభించిన డిజిటల్ శిక్షణలో ఆంధ్రప్రదేశ్ కేవలం ఆరు నెలల కాలంలోనే దేశంలో మొదటిస్థానంలో నిలి చింది. రాజ స్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఏపీ మొదటిస్థానంలో నిలిచింది. సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వం, దూరదృష్టికి ఇది నిదర్శనం.*

3





# మీ స్పందన భేష్

- ❑ మంచి కార్యక్రమానికి మద్దతు పలికారు
- ❑ తలసేమియా రన్‌పై సీఎం చంద్రబాబు
- ❑ విశాఖ నగర ప్రజలకు అభినందన

తలసేమియా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన రన్ విజయవంతమైంది. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. బాధితులకు అండగా నిలవాలనే ప్రయత్నానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనకు వంద నాలు. ఒక మంచి కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

4

# భారీవర్షాలపై అప్రమత్తం







- అల్పపీడన ద్రోణితో హెచ్చరికలు
- అప్రమత్తంగా ఉండాలని సూచనలు
- విజయవాడలో కుండపోత వర్షం
- విమానాల ల్యాండింగ్‌కు అడ్డంకులు

4



## వర్షాకాలంలోనూ పనులు ఆగొద్దు



4

అమరావతి నిర్మాణాలపై మంత్రి నారాయణ సమీక్ష

## విమాన ఘటనపై తప్పుడు ప్రచారం వద్దు



- తుది నివేదిక రాకుండా ఎలా అంటారు
- ఏఏఐబీపై నాకు పూర్తిగా నమ్మకం ఉంది
- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

2

## లిక్కర్ స్కాంలో మిథున్‌రెడ్డి పాత్ర స్పష్టం



- మద్యం ఆదాయానికి గండికొట్టారు
- మనీ ట్రయల్‌లో పాలుపంచుకున్నారు
- దోపిడీ అమలుకు సత్యప్రసాద్‌ను వాడారు
- అరెస్ట్ గ్రౌండ్స్‌లో సంచలన విషయాలు
- ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించిన కోర్టు

2

## ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు కొత్త రూపు

- పర్యాటకాభివృద్ధిలో భాగస్వాములను చేస్తాం
- వచ్చే నెలలో తిరుపతిలో టూరిజం కాంక్లేవ్
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

2



చైతన్యరథం



# పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

## ఎస్సీ, ఎస్టీ యువతకు అవకాశం - మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): అంబేద్కర్ స్టడీ సర్కిల్ కేంద్రాల ద్వారా పోటీ పరీక్షల కోసం నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధి కారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి కేంద్రాలుగా బ్యాంక్ పీవో, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కోసం అభ్యర్థుల నుంచి త్వరలో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ ఎస్సి, ఎస్టీ యువత వినియోగించుకోవాలని సూచించారు.

# విమాన ఘటనపై తప్పుడు ప్రచారం తగదు

- తుది నివేదిక రాకుండా నిర్ధారణకు రావద్దు
- ఏఏఐబీపై నాకు పూర్తిగా నమ్మకం ఉంది
- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు



న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం కుప్పకూలిన ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు తప్పుప ట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పనికాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజి యాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్య లు చేశారు. 'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సం బంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే ఏఏఐబీ పాశ్చా త్య మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వ ప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఏఏఐబీ అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు.

జూన్ 12న జరిగి ఘోర దుర్ఘటనపై వెస్ట్రన్ మీడియా ముఖ్యంగా పైలెట్ల తప్పదమే కారణమన్న విధంగా కథనాలు వెలు వరించింది. రెండు ఇంజన్లకూ వెళ్లే ఇంధనాన్ని కంట్రోల్ చేసే స్విచ్‌లను కెప్టెన్ ఆపేసినట్టు ఒక యూఎస్ అధికారిని ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కథనం ప్రచురించింది. అయితే, ఈ కథ నాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తోసిపుచ్చింది. అంతర్జాతీయ మీడియాకు చెందిన కొందరు ఎలాం టి నిర్ధారణ లేకుండానే బాధ్యత లేని కథనాలు ప్రచురిస్తున్నారని, దర్యాప్తు కొనసాగుతుండగా ఇలాంటి కథనాలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొంది. తుది నివేదిక వచ్చేంత వరకూ మీడియా సంస్థలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసింది. బోయింగ్ 787-8 కుప్పకూలిన దుర్ఘటనలో విమానంలోని 241 మందితో పాటు కుప్పకూలిన ప్రదేశంలోని 19 మంది మృతిచెందారు. భార తదేశ విమానయాన చరిత్రలోనే ఇది ఘోర దుర్ఘటనగా నిలిచింది.

# ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు కొత్త రూపు



- పర్యాటకాభివృద్ధిలో భాగస్వాములను చేస్తాం
- వచ్చే నెలలో తిరుపతిలో టూరిజం కాంక్లేవ్
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

కాకినాడ(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే రాష్ట్రంలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ సరికొత్త కార్యరూపంలోకి వస్తుందని మం త్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం కాకినాడ విద్యుత్ నగర్‌లోని ఏ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కాకినాడ ఈవెంట్ మేనే జర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం, ఈమా లైమ్‌లైట్ అవా ర్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈమా లైమ్‌లైట్ అవార్డుల వేడుకలో భాగంగా ప్రతిభా వంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్‌ఈడీ టెక్నీషియన్లు తదిత ర నటులు, కళాకారులకు అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీపీపీ విధా నంలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ భాగం కావాలని సూచించారు. సరికొత్త ఆలోచనలు, సృజనాత్మక తతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ ద్వారా మరింతమంది పర్యాటకులను ఆకర్షిం చాలని కోరారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ సమావేశం నిర్వహించి అసోసియేషన్ల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈవెంట్ పరిశ్రమలో అత్యుత్తమ ప్రతిభ ను గుర్తించి సత్కరించడానికి ఉద్దేశించిన ఈమా లైమ్‌లైట్ అవా ర్డులను అందించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభి వృద్ధి చేసేందుకు విశాఖపట్నం, విజయవాడలలో టూరిజం కాం క్లేవ్‌లు నిర్వహించామన్నారు. త్వరలోనే తిరుపతిలో ఇన్వెస్టర్ కాం క్లేవ్ నిర్వహిస్తామని చెప్పారు. పీపీపీ విధానంలో పర్యాటక అభివృ ద్ధి చేపట్టేందుకు ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. టూరి జం ప్యాకేజీల ఏర్పాటు, పర్యాటకుల కోసం యాక్టివిటీస్ తీసు కొస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్‌నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేస్తున్నా మన్నారు. ఈ నేపథ్యంలో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ల అవసరం ఉం టుందన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు, పర్యాటక ప్రాంతా ల్లో పర్యాటకులు ఎక్కువరోజులు ఉండేందుకు తాము చర్యలు చేపట్టామని, అందులో భాగంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లను విని యోగించుకుంటామన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సం బంధించి కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం నుంచి ఈవెంట్ మేనేజర్స్, ఈవెంట్‌లలో పాల్గొనే కళాకారులకు సరైన అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌లను ప్రోత్సహించి ముందు కు తీసుకెళ్లే బాధ్యత తీసుకుని ఎలాంటి అవకాశాలు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వపరంగా దృష్టిసారిస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో ప్రతిభ కనబరుస్తున్న చింతపల్లి బన్నిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సినిమా రంగానికి సంబంధించిన నటీనటులు, కళాకారులు, కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ నిర్వాహకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాంలో మిథున్‌రెడ్డి పాత్ర స్పష్టం

- మద్యం ఆదాయానికి గండికొట్టారు
- మనీ ట్రయల్‌లో పాలుపంచుకున్నారు
- కుట్ర అమలుకు సత్యప్రసాద్‌ను వాడారు
- రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు
- ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించిన కోర్టు



*అమరావతి (చైతన్యరథం): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి ఏసీబీ కోర్టు ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది. లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి ఏ4గా ఉన్నారు. దాంతో ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిం చారు. కాగా రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెలుగు లోకి వచ్చాయి. కోర్టులో 10 పేజీల రీజన్స్ ఫర్ అరెస్టు రిపోర్టు దాఖలు చేసిన సిట్ అధికారులు లిక్కర్ స్కాం కేసులో మిథున్‌రెడ్డి పాత్ర స్పష్టంగా ఉందని తెలిపారు. మనీ ట్రయల్‌తో పాటు కుట్ర దారుడుగా మిథున్‌రెడ్డిని పేర్కొన్నారు. మద్యం విధానం మార్పు, అమలు, ఇతర నిందితులతో కలిపి డిస్టిలరీలు, సప్లయర్ల నుంచి నగదు తీసుకున్నట్లు నిర్ధారించారు.*

*ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్‌కు ఐఏఎస్‌గా పదోన్నతి కల్పిస్తామని ఆశ చూపించి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారని వివరించారు. కుట్ర అమలుకు సత్యప్రసాద్‌ను ఉపయోగించారని తెలిపారు. బెవరేజెస్ కార్పొరేష న్ అధికారులతో సమావేశమై డిస్టిలరీల నుంచి ముడుపులు సేక రించి రాష్ట్ర ఆదాయానికి గండి కొట్టారని సిట్ అధికారులు వెల్ల డించారు. లిక్కర్ స్కాంలో లోతైన కుట్ర దాగి ఉందని వివరిం చారు. ఈ కుట్ర ఛేదించేందుకు భవిష్యత్‌లోనూ దర్యాప్తు అవసర మని స్పష్టం చేశారు.*

*ముడుపుల ద్వారా నిందితులు, ప్రైవేట్ వ్యక్తులు, ఉన్నతాధికారులు రాజకీయ నేతలు, గత ప్రభుత్వంలో ఉన్నవారు లబ్ధి పొందారని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు అరెస్టయి న వారితో పాటు పరారీలో ఉన్న వారిని కూడా.. అదుపులోకి తీసుకుని విచారించాల్సి ఉందని సిట్ అధికారులు పేర్కొన్నారు.*

*మద్యం ముడుపులను 2024 ఎన్నికల్లో పోటీ చేసిన అప్పటి అధికార పార్టీ అభ్యర్థులకు పంపిణీ చేశారని పేర్కొన్నారు. నిందితు లకు రాజకీయ పలుకుబడి ఉండటంతో.. సాక్షులను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. మరింత దర్యాప్తు కోసం మిథు న్‌రెడ్డికి రిమాండ్ విధించాలని కోరారు. ప్రభుత్వ ఖజానాకు రూ.3,500 కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని చెప్పారు. మిథున్‌రె డ్డిపై గతంలోనూ 7 క్రిమినల్ కేసులు ఉన్నాయని సిట్ అధికారులు వెల్లడించారు. గతంలోనూ దర్యాప్తు సంస్థకు మిథున్‌రెడ్డి సహకరిం చలేదని గుర్తుచేశారు. నిందితుడు మిథున్‌రెడ్డి కస్టోడియల్ విచార ణ అవసరమని చెప్పారు. ముడుపుల పంపిణీ, కమీషన్లు ఎవరెవ రికి చేరాయో తెలుసుకోవాల్సి ఉందని వెల్లడించారు. ఈ కేసులో అంతిమ లబ్ధిదారులెవరో తేలాల్సి ఉందని సిట్ అధికారులు పేర్కొన్నారు.*

# పోరాటయోధుడికి వందనం

- టీడీపీ నేత శేషగిరిరావు మృతి
- మాచర్లలో వైసీపీపై నాడు తిరుగుబాటు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా

అమరావతి (చైతన్యరథం): గత ఎన్నికల్లో పాల్వాయి గేటు పోలింగ్ బూత్‌లోకి వచ్చి ఈవీఎంలను నేలకేసికొట్టిన నాటి వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎదురొడ్డి నిలిచిన టీడీపీ కార్య కర్త, మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేట్‌కు చెందిన నంబూరి శేషగిరిరావు ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. దీనిపై ఎక్స్ వేదికగా చంద్రబాబు స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశా రు. నంబూరి ఫొటోతో పాటు అప్పటి పోలింగ్ బూత్ ఘటనకు సంబంధించిన ఫొటోలు పోస్ట్ చేశారు. 'మాచర్ల నియోజకవర్గం, పాల్వాయిగేట్ గ్రామానికి చెందిన టీడీపీ నేత నంబూరి శేషగిరిరా వు గుండెపోటుతో మృతిచెందడం విచారకరం. నాడు ప్రతిపక్షంలో వైసీపీ అరాచకాలపై తిరుగుబాటు చేసి వీరోచితంగా పోరాడిన యోధుడిని కోల్పోవడం బాధగా ఉంది. పసుపుజెండా చేతబట్టి రౌడీ, ఫ్యాక్షన్ రాజకీయ నాయకులపై శేషగిరిరావు చేసిన తిరుగు బాటు తెలుగుదేశం పార్టీకి స్ఫూర్తిగా నిలిచింది. శేషగిరిరావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

### ఆత్మకు శాంతి చేకూరాలి: లోకేష్

మాచర్ల నియోజకవర్గం పాల్వాయి గేట్ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నంబూరి శేషగిరిరావు మృతిపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఆయన మృతి వార్త బాధించింది. గత ఏడాది ఎన్నికల సమయంలో ఫ్యాక్షన్ లీడర్లకు ఎదురొడ్డి ఆయన చూపిన తెగువ ఇప్పటికీ కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. శేషగిరిరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.







# కర్మయోగిలో ఏపీకి మొదటి స్థానం

- ఆరు నెలల్లోనే వేగవంతంగా ప్రగతి
- సీఎం చంద్రబాబు దూరదృష్టి ఫలితం
- పాలన వేగవంతంలో మార్గదర్శకం
- ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ శిక్షణ



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పరిపాలనలో నైపుణ్యం, సమర్థత, వేగం అనేవి త్వరితగతిన ప్రజలకు సేవలు అందించడంలో తోడ్పడతాయి. అందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్య, వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఐజీవోటీ కర్మయోగి డిజిటల్ శిక్షణ వేదిక ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించింది. ఈ వినూత్న ప్లాట్ ఫారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేవలం ఆరు నెలల కాలంలోనే దేశంలో మొదటిస్థానం దక్కించుకుంది. రాజస్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఏపీ మొదటిస్థానంలో నిలిచింది.

### డిజిటల్ పరిపాలనలో చంద్రబాబే మార్గదర్శక శక్తి

ఈ ఘన విజయానికి మూలకారణం ముఖ్యమంత్రి చంద్రబా బు దూరదృష్టి. ప్రజలకు వేగంగా సేవలు అందించాలంటే ప్రభు త్వ ఉద్యోగులకు నైపుణ్య, సాంకేతిక శిక్షణ అవసరాన్ని గుర్తించా రు. డిజిటల్ గవర్నెన్స్‌పై శ్రద్ధ పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలో సాం కేతికతను ప్రవేశపెట్టడం, డేటా ఆధారిత పాలనను అమలు చేయ డం, ప్రజలకు వేగవంతమైన సేవలందించడం వంటి అంశాలపై మొదటి నుంచి స్పష్టమైన వైఖరితో ఉన్నారు. దాని ఫలితంగానే ఉద్యోగులు శిక్షణను పూర్తిచేసుకున్నారు. ఆయన మార్గనిర్దేశం మేరకు అధికారులు ముందుకు సాగుతున్నారు.

### కార్యనిర్వాహక శ్రేణి కృషి చేసిన అధికారులు

ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ముఖ్య కార్యనిర్వా హక అధికారి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి పీయూష్‌కుమార్ ఈ ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు నడిపించారు. ఈడీ వి.ఆర్.ఆళపర్తి అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. విజన్ 2047 స్వర్ణాంధ్ర దిశగా ఇది అద్భుతమై న ముందడుగు. ఈ విజయం సాంకేతిక ప్రగతికి, పాలనా సమ ర్థతకు, ప్రజల నమ్మకానికి ప్రతీకగా నిలిచింది. ఇది కేవలం ఒక డిజిటల్ ప్రోగ్రాం సక్సెస్ మాత్రమే కాదు విజన్ 2047 – స్వర్ణాం ధ్ర లక్ష్యానికి చేరువయ్యే మార్గంలో తొలి అడుగు. ఏపీ దేశంలోనే కాకుండా గ్లోబల్ బెస్ట్ గవర్నెన్స్ ప్రాక్టీసెస్‌కు నిదర్శనంగా నిలుస్తోంది.

# లాల్ దర్వాజా బోనాలు ప్రారంభం

*మహంకాళి ఆలయం దగ్గర ఏర్పాట్లు - భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు*





హైదరాబాద్ (చైతన్యరథం): లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలు ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి బోనాలు సమర్పించడానికి భక్తు లు భారీగా తరలివస్తున్నారు. ఆలయానికి భక్తులు క్యూ కట్టడంతో పరిసర ప్రాంతాలు కిటకిటలాడుతున్నాయి. బోనాలతో వచ్చే భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. బోనాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారి పాటలతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తులు భారీగా ఆలయానికి తరలివస్తుండటంతో అమ్మవారి దర్శనానికి గంటల సమయం పడుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశా రు. అమ్మవారి బోనాల కోసం పోలీసులు భారీ భద్రత నిర్వహిస్తు న్నారు. సుమారు 2500 మంది పోలీసులతో ప్రభుత్వం పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. బోనాలు జరుగుతున్న తీరును సమీక్షిం చేందుకు ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అమ్మవారి బోనాల భద్రతా విధుల్లో సిటీ పోలీసులతో పాటు జిల్లా పోలీసులు కూడా పాల్గొన్నారు. జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు జరగ కుండా క్రైమ్ పార్టీలు ఆ ప్రాంతాల్లో మోహరించాయి. బోనాల్లో పోకిరిల ఆట కట్టించేందుకు మఫ్టీల్లో షీ టీమ్స్ తిరుగుతున్నాయి. సున్నితమైన ప్రాంతాల్లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను మోహరించారు. ఇప్పటికే బోనాల సందర్భంగా వైన్‌షాపులను ప్రభుత్వం మూసి వేసింది. బోనాలు జరుగుతున్న ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# ఇంటర్ విద్యార్థులకు తల్లికి వందనం నిధులు



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ ముందుకెళుతోంది. ప్రభుత్వ, ప్రైవేట్‌తో పాటు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 9, 10 విద్యార్థులకు.. అలాగే ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం షెడ్యూల్డ్ క్యాస్ట్(ఎస్సీ) విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ పథకం ద్వారా 3.93 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంలో 40 శాతం వాటా గా.. రూ.382.66 కోట్లను తల్లుల ఖాతాలకు జమ చేసింది. అలాగే 9, 10 తరగతుల ఎస్సీ డే- స్కాలర్ విద్యార్థులకు రూ. 10,900 మొత్తాన్ని విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో జమ చేసింది. ఇక 9,10 తరగతుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు రూ. 8,800 నగదు మొత్తాన్ని ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో వేసింది. అదేవిధంగా ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువు తున్న ఎస్సీ విద్యార్థులకు.. మొత్తం ర్యాంకింగ్ ఆధారంగా రూ. 5,200 నుంచి రూ.10,972 వరకూ పిల్లల తల్లుల ఖాతాలో నగదు వేసింది. కాగా ఈ పథకం ద్వారా 42,69,459 మంది తల్లుల ఖాతాల్లో 67,27,164 మంది విద్యార్థులకు రూ.15 వేలు చొప్పున నగదు జమ చేస్తున్నారు. అయితే ఈ రూ.15 వేలల్లో రూ.2 వేలు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే ఖాతాలకు మళ్లించి పాఠశాలల నిర్వహణ, అభివృద్ధి, పారిశుద్ధ్యం కోసం వినియోగి స్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ తల్లికి వందనం నిధులను ఆయా కార్పొరేషన్ల ద్వారా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## వర్షాకాలంలోనూ పనులు ఆగొద్దు

**- మంత్రి పొంగూరు నారాయణ**

**- అమరావతి నిర్మాణాలపై సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): సీఆర్డీఏ, ఏడీసీ ఇంజనీర్లతో ఆదివా రం పురపాలక మంత్రి పొంగూరు నారాయణ అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. సమావేశానికి సీఆర్డీఏ, ఏడీసీ ఇంజనీర్ ఇన్ చీఫ్ గోపాలకృష్ణారెడ్డి, ఆయా పనులు పర్యవేక్షిస్తున్న ఈఈలు హాజరయ్యారు. అమరావతిలో జరుగుతున్న భవనాల నిర్మాణాలు, రోడ్లు, ఇతర పనుల వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అమరావతి నిర్మాణంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉపయోగిస్తున్న మెషినరీ గురించి అధికారులు వివరించారు. వర్షాకాలంలో కూడా పనులు జాప్యం లేకుండా అవసరమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు.

## గాలిలో రెండు విమానాల చక్కర్లు

**- గన్నవరంలో ల్యాండింగ్‌కు వర్షం అడ్డంకి**

**- భయాందోళనలో ప్రయాణికులు**

విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. గన్నవరంలో దాదాపు రెండు గంటలుగా ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో స్థానిక వాతా వరణం పూర్తిగా మారిపోయింది. దాంతో గన్నవరం ఎయిర్ పోర్ట్ లో హైదరాబాద్ నుంచి వచ్చిన ఇండిగో విమానం ల్యాండ్ కావా ల్సి ఉంది. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో.. సదరు విమానం గాలిలో చక్కర్లు కొడుతుంది. అలాగే ఢిల్లీ నుంచి గన్న వరంలో దిగాల్సిన ఎయిర్ ఇండియా విమానం సైతం తిరువూరు, విస్సన్నపేట పరిసర ప్రాంతాల్లో గాలిలో చక్కర్లు కొడుతుంది. దీంతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర భయాందోళన చెందు తున్నారు. వాతావరణం అనుకూలించకుంటే.. సదరు విమానాల ను విశాఖపట్నం లేదా రాజమండ్రిలో ల్యాండ్ అయ్యేలా పౌర విమానయాన సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. అక్కడి వాతా వరణ పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశంపై వారు ఆరా తీస్తు న్నారు. ఈ రెండు ఎయిర్ పోర్ట్లల్లో ఎక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నా.. అక్కడ వీటిని లాండింగ్ చేసేందుకు అధి కారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. మరోవైపు తిరుపతి సమీ పంలోని రేణిగుంట విమానాశ్రయం నుంచి ఆదివారం ఉదయం హైదరాబాద్ బయలుదేరి వెళ్లాల్సిన ఇండిగో విమాన సర్వీసును సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ సర్వీసు సాయంత్రం నడుపుతామని ప్రయాణికులకు హామీ ఇచ్చిం ది. దాదాపు 221 మంది ప్రయాణికులు ఈ సర్వీసు ద్వారా హైద రాబాద్ చేరుకోవాల్సి ఉంది. ఆదివారం రాత్రి 7.40 గంటలకు విమాన సర్వీసును సంస్థ ఏర్పాటు చేసింది. అయితే ఈ విమానం టేకాఫ్ అయిన వెంటనే వాతావరణ పరిస్థితులు ఏ మాత్రం అను కూలించకపోవడంతో విమానాన్ని రేణిగుంట ఎయిర్ పోర్ట్‌లో ల్యాండ్ చేశారు. దీంతో ఇండిగో సంస్థపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఉదయమే చెబితే తాము మరో ప్రత్యామ్నాయం ఏర్పాట్ల ద్వారా గమ్యస్థానానికి చేరుకునే వారమని ప్రయాణికులు వాపోతున్నారు.

## కార్మికుడికి బీసీజేఆర్ ట్రస్ట్ సాయం

బనగానపల్లె (చైతన్యరథం): మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్మిక బీమా పథ కం కింద సయ్యద్ సజ్జద్ హుస్సేన్‌కు రూ.15 వేలు ఆర్థికసాయం చేశారు. రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చేతులమీదుగా నగదు అందజేశారు. బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన సయ్యద్ సజ్జద్ హుస్సేన్ భవన నిర్మాణ సెంట్రింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు పడిపోవడం తో నడుము భాగం తీవ్రంగా దెబ్బతినగా ఆపరేషన్ చేయిం చుకున్నారు. వైద్యసాయం నిమిత్తం బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ చేదో డుగా నిలిచింది. బీసీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్మిక బీమా పథకంలో నమోదు చేసుకున్న వారు ఏదైనా ప్రమాదంలో మర ణిస్తే ఆ కుటుంబానికి రూ.లక్ష, యాక్సిడెంట్ జరిగితే తక్షణ వైద్య సాయం కోసం దాదాపు రూ.20 వేలు అందజేస్తున్నారు.

## కోస్తా జిల్లాలకు భారీ వర్ష సూచన

**అల్పపీడన ద్రోణితో హెచ్చరికలు**

**అప్రమత్తంగా ఉండాలని సూచనలు**

అమరావతి (చైతన్యరథం): ఏపీలో పలు ప్రాంతాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిశాయి. కాగా బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి కొనసాగుతోంది. ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళా ఖాతంలో మరో అల్పపీడన ద్రోణి ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతా వరణ శాఖ హెచ్చరించింది. దీని ఫలితంగా ఉత్తర, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో పిడుగు లతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనే జింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదన్నారు. కాగా సోమవారం విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.

# మీ స్పందన అమోఘం

**మంచి కార్యక్రమానికి మద్దతు - తలసేమియా రన్‌పై సీఎం**

అమరావతి (చైతన్యరథం): తలసేమియా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో శనివారం విశాఖ పట్నం సాగర తీరంలో తలసీమియా రన్‌లో లక్షలాది మంది పాల్గొనగా కార్యక్రమం విజయవంతమైంది. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తలసీమియా బాధితులకు అండగా నిలవాలనే ప్రయత్నానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనకు వందనాలు. తలసేమియా బాధితుల కోసం విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ నిర్వహి స్తే వందల మంది ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేశారు. ప్రమాదకరమైన ఈ వ్యాధిపై చైతన్యం తెచ్చేందుకు, బాధితులకు అండగా ఉండేందుకు విశాఖ సాగర తీరంలో నిర్వహించిన తలసేమియా రన్‌కు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ మద్దతు తెలియజేశారు. ఒక మంచి కార్యక్రమం చేపడితే ప్రజలు ఎంత మద్దతుగా ఉంటారో చెప్పడానికి ఈ స్పందనే ఉదాహరణ అంటూ అందరికీ ధన్య వాదాలు తెలిపారు. అందరి మద్దతుతో మా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.






# కుల ధ్రువీకరణ సమస్యకు పరిష్కారం

***మంత్రి సుభాష్ చొరవతో మోక్షం - ఆనందం వ్యక్తం చేసిన బాధితులు***

రామచంద్రపురం (చైతన్యరథం): కుల ధ్రువీకరణ పత్రాలు లేక సంక్షేమ పథకాలు పొందలేని నిస్సహాయ స్థితి వారిది. మంత్రి సుభాష్ చొరవతో ఆ సమస్యకు పరిష్కారం లభించింది. రామచంద్రపురం నియోజకవర్గంలోని ద్రాక్షారామ గ్రామపంచా యతీ పరిధిలోని మండాలమ్మ పేట కొత్త కాలనీకి చెందిన మం దుల కులానికి చెందిన వారు ఏళ్లుగా ద్రాక్షారామంలో నివసిస్తున్నారు. వీరి ప్రధాన వృత్తి ఆయుర్వేద మందులను తయారు చేసే అమ్ముకోవడం. అందువల్ల మందులోళ్లు అని పిలిచేవారు. ప్రస్తుతం వీరు ఉపాధి నిమిత్తం తల వెంట్రుకలు కొనడం, టీవీ కవర్లు అమ్మడం వంటి చిన్న చిన్న తదితర పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి అనేక సంవత్సరాలుగా కుల ధ్రువీ కరణ పత్రాలు లేవు. ఈ సమస్యను ద్రాక్షారామం సర్పంచి కొత్తపల్లి అరుణ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి



తీసుకు వచ్చారు. ఆయన ఆర్డీవో, రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. వీరంతా కేంద్ర ప్రభుత్వ గెజిట్ ప్రకారం రాష్ట్రంలో గ్రూప్ ఏలో, సీరియల్ నెంబర్ 36లో ప్రకటించిన దాని ప్రకారం మందుల బీసీఏ 38 (155) చెందిన వారని గెజిట్ ప్రకారం గుర్తించి వీరందరికీ బీసీఏ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. ఆదివారం కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారంతా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

***- తెలంగాణ 10 జిల్లాల్లో రెడ్ అలర్ట్***

హైదరాబాద్(చైతన్యరథం): తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో వరుసగా నాలుగో రోజు వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంబర్‌పేట్, తార్నాక, ఉప్పల్, హబ్సిగూడ, మలక్ పేట, చాదర్ ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, హిమాయత్ నగర్, నల్లకుంటతోపాటు బషీర్‌బాగ్‌లో భారీ వర్షం కురుస్తుంది. బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి అవరించి ఉంది. దీంతో జూలై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ క్రమంలో రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ వెల్లడించింది. అలాగే తెలంగా ణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుందని సూచించింది. అందులో భాగంగా హైదరాబాద్ సహా 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు శనివారం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం



సూచించింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతా ధికారులకు విజ్ఞప్తి చేసింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు. లోత ట్టు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇంకోవైపు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్‌వర్క్స్‌తోపాటు ఇతర అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు. భారీ వర్షాలపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు సీఎం సూచించారు. నగరంలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



టెక్కలి, (చైతన్యరథం): దివ్యాంగుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆదివారం టెక్కలి ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి ఉపకరణాల కోసం సుమారు రూ.3.50 కోట్ల నిధులను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంజూరు చేయడం హర్షణీయమని ఆయన అభినందించారు. టెక్కలి డివిజన్‌లోని ఆల్ఇన్‌కో సంస్థ తయారు చేసిన రూ.73 లక్షల విలువైన 352 ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ.500 నుంచి రూ.6000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కిడ్నీ, లివర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడిన వారికి రూ.15,000 పింఛన్ అందజేస్తున్నామని గుర్తు చేశారు. జిల్లాలో దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మోటార్ వాహనాలను అందించిన ఘనత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నకిలీ వికలాంగ ధ్రువపత్రాలు సృష్టించి పింఛన్లు పొందడం వల్ల నిజంగా అంగవైకల్యం కలిగిన వారికి అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరన్ ద్వారా పంపిణీ చేసిన వికలాంగ ధ్రువపత్రాలను సమీక్షించి, అర్హులైన వారి జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.




# వ్యాపారులకు అండగా కూటమి ప్రభుత్వం

## ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్

విజయవాడ, (చైతన్యరథం): విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్‌డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఐదవ కార్యవర్గ సమావేశానికి ఆర్యవైశ్య వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల నుండి వచ్చిన రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. వీరందరూ వివిధ జిల్లాల్లో వారి వ్యాపారాల్లో ఉన్న సమస్యలను దూండి రాకేష్ దృష్టికి తీసుకువచ్చారు. కాగా ఆయా శాఖ మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారి సమస్యలు తెలియజేసి వారికి పరిష్కారం వచ్చే విధంగా చేస్తానని దూండి రాకేష్ హామీ ఇచ్చారు. ఎంతో ప్రాముఖ్యత గల ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ యొక్క నూతన లోగో ను దూండి రాకేష్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ యొక్క నూతన కార్యాలయానికి తను వంతు సాయంగా తన జీతం నుండి 1,00,116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రత్నం, ప్రధాన కార్యదర్శి కరుణ్ కుమార్ మరియు కోశాధికారి సాధు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి

అనంతపురం, (చైతన్యరథం): చదువులతోపాటు క్రీడలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని నాయక్ నగర్‌లో ఉన్న స్మాస్ అకాడమీ లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిసాయి. బ్యాట్మింటన్ ఛాంపియన్ షిప్ 2025లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పోటీల నిర్వాహకులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలో చదువులతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వీరంతా రాష్ట్రస్థాయిలో బాగా రాణించి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. విద్యార్థులకు చదువులు ఎంత ముఖ్యమో వారికి క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు కూడా కేవలం చదువులపై మాత్రమే ఒత్తిడి చేయకుండా క్రీడల వైపు కూడా తమ పిల్లలని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. క్రీడల్లో రాణిస్తే చదువులో కూడా వారు రాణించే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలని సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి క్రీడల వైపు మొగ్గు చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బి బుగ్గయ్య చౌదరి జనరల్ సెక్రెటరీ జయ్ కుమార్, అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకుడు సాకే జయప్ప పాల్గొన్నారు.






పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో నిర్మిస్తున్న ట్రైబల్ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ స్టేట్ చైర్మన్ రాజశేఖర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కురుపాం మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, టిడిపి నాయకులు ఆకుల రమేష్ , సువ్వాన గోవిందా, సుఖేష్ చంద్ర పండ పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పంపిణీకి లేఅవుట్లు సిద్ధం చేయండి

## వ్యవసాయశాఖా మంత్రి అచ్చెన్నాయుడు



టెక్కలి, (చైతన్యరథం): పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అనువైన స్థలాన్ని గుర్తించి గృహ నిర్మాణాల లేఅవుట్లను సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ లోని అంచనా వ్యయం రూ.27 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువలకు, ఎన్ హెచ్ 16 నుండి అంజనాపురం మీదుగా సవర గోపాలపురం వరకు రూ. 1.98 లక్షలతో నిర్మించనున్న రహదారులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం టెక్కలి మండలం అంజనాపురంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అవసరమైన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పేదలకు ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు. అంజనా పురంలో అందుబాటులో ఉన్న స్థలాన్ని పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలు పంపిణీకి అనుగుణంగా లేఅవుట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.

అదేవిధంగా టెక్కలి చేరి వీధి సమీపంలో నాలుగు ఎకరాలు సేకరించి లేఅవుట్లు నిర్మాణం ద్వారా అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్ల స్థలాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆర్డీఓ ఎం కృష్ణమూర్తినీ ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదు,గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో ఐదేళ్లపాటు కనీసం మౌలిక వసతులు కల్పించలేదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం టెక్కలి మండలం ఆంజనేయ పురంలో గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం వివరించారు. గతంలో తాను మంత్రి గా ఉన్నప్పుడు రహదారులు మంజూరు చేశానని ప్రభుత్వం మారడంతోఐదేళ్లపాటు వాటిని పూర్తి చేయకుండా వదిలేసారని ఆరోపించారు.రైతుల ప్రయోజనం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిన వాటిని కూడా ఐదేళ్లపాటు పట్టించుకోలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలు గుర్తించివాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. వారికున్నటువంటి ఒక ఛానల్, పత్రికలో అసత్యలు రాస్తున్నారని మండిపడ్డారు. ఈ నెలలోనే వితంతు పింఛన్లు అందిస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, ఇంచార్జ్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సహాయ సంచాలకులు ఎల్.వి. ఎన్.శ్రీధర్ రాజా, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్.రామ కృష్ణ, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

# నీట మునిగిన పంటపొలాల పరిశీలన

**తక్షణ చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులకు ఎమ్మెల్యే ముప్పిడి ఆదేశం, రైతుల కృతజ్ఞతలు**



కొవ్వూరు, (చైతన్యరథ,):విజ్జేశ్వరం బ్యారేజ్ నుండి అప్పారావు కెనాల్ ద్వారా వచ్చిన అధిక వర్షాలకు చాగల్లులోని రాళ్ల మడుగు నుండి వచ్చే వర్షం నీరు కలిసి ఎక్కువ నీరు విడుదల అయిన కారణంగా దారవరం గ్రామంలో ముంపుకు గురైన పంట పొలాలు కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంలో శాసనసభ్యుల వారికి రైతులు వారి పంట పొలాలకు నష్టం కలగకుండా, నీటి ఉధృతి తగ్గించడానికి విజ్జేశ్వరం బ్యారేజ్ నుండి నీటి విడుదల తగ్గించేలా చర్యలుతీసుకోవాలని విన్నవించారు. పంట పొలాలను పరిశీలించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి బ్యారేజ్ నుండి నీటి విడుదల శాతం తగ్గించి రైతులను ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



కొవ్వూరు మండలం పసివేదల పీఏసీఎస్ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రా షుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్చిబాబు, కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

# ధవళేశ్వరంలో ఇంటింటికీ టీడీపీ

**పాల్గొన్న ఎమ్మెల్యే బుచ్చియ్య చౌదరి అనుచరులు**

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం ఆదివారం ధవళేశ్వరం 108వ బూత్‌లో తెలుగుదేశం పార్టీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, నియోజకవర్గ పరిశీలకులు డొక్కా నాద్‌బాబు ఇంటి ఇంటికీ వెళ్లి సంవత్సరకాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాల కోసం ప్రజల ద్వారా తెలుసుకొని రాబోయే రోజుల లో చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, గ్రామ టిడిపి అధ్యక్షులు పందూరి అప్పారావు, ఆళ్ళ ఆనందరావు, పుక్కల రాజు,కోరాడ వెంకటేష్, దొడ్డి బాబ్జి, ఇళ్ల రాంబాబు,నాల్ల రమేష్, బత్తిని ఏడుకొండలు,షేక్ మహబూబ్, నీలు కోటేశ్వరరావు, ఆళ్ళ విఠల్, పల్లా రామస్వామి యాదవ్,యల్లాపు పాండురంగారావు, బొక్క శ్రీనివాస్, నాగేశ్వరావు, అడపా శ్రీనివాస్, నూకమ్మ, దాసరి సాగర్, అశోక్, బొబ్బిలి రామకృష్ణ, యల్లపు వెంకటేశ్వరావు,పేర్ల కోదండం, ఐటీడీపి సభ్యులు కోరాడా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# కార్మికుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది

**సాంకేతిక పరిజ్ఞానంతో ఆటో కార్మికుల ఆదాయం మరింత పెరగాలి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో టీఎన్టీయూసి అనుబంధంగా ఆన్లైన్ ఆటో యూనియన్ ప్రారంభోత్సవం యాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, పాల్గొన్న గన్ని కృష్ణ**

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) చెప్పారు.కూటమి ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో టీఎన్టీయూసికి అనుబంధంగా ఏర్పాటు చేసిన ది రాజమహేంద్రవరం ఆన్లైన్ ఆటో డ్రైవర్స్,అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఆనంద్ రీజన్సీ పందిరి ఫంక్షన్ హాలులో జరిగింది. ఆన్లైన్ ఆటో యూనియన్ కు సంబంధించిన యాప్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులు ఆవిష్కరించారు. కుడుపూడి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్మిక పక్షపాతి అని, పార్టీలకు, నియోజకవర్గాలకు అతీతంగా తాను కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని, ఇప్పుడు ఆ పరిజ్ఞానంతో ఆటో కార్మికుల కోసం ఒక కొత్త యాప్ రూపుదిద్దుకోవడం ఆనందించదగ్గ విషయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు.ఈ సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికులకు మరింత ఆదాయం పెరిగేందుకు దోహదపడేలా ఈ యాప్ రూపొందించారని ఆయన అభినందించారు. రోజుకు 24 గంటలు కష్టపడి ఆటో నడిపే ఆటో కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.రాత్రి పగలు పని చేసే ఆటో డ్రైవర్లు ఆటో ఎక్కిన ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానం చేర్చుతారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు.అలాంటి ఆటో కార్మికులు క్షేమంగా ఇంటికి చేరుకుని కుటుంబంతో సంతోషంగా గడపాలని, వారికి ఆదాయం కూడా పెరగాలని అందుకు ఈ యాప్ దోహదపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు.గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రోడ్లు గోతులు పడి అధ్వానంగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లు వేశామని, అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు.ఆటో ఎక్కిన ప్రయాణికులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఆటో డ్రైవర్లు చెప్పాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు.గత వైసీపీ పాలనలో రాత్రిపూట తిరిగే ఆటో డ్రైవర్లు ఎవరు ఎక్కడ దారికాచి దోపిడీ చేస్తారోనని అనుక్షణం భయంతో గడిపేవారని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లను ఎక్కడికక్కడ అరికట్టి ఇప్పుడు అందరూ నిర్భయంగా స్వేచ్ఛగా బయట తిరిగేలా చేయగలిగామని ఆయన అన్నారు.ఆటో డ్రైవర్లకు అధికారుల నుంచి, పోలీసుల నుంచి వేధింపులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఇటీవల టూ వీలర్ మెకానిక్ కార్మికులకు ఏ పార్టీ అనేది చూడకుండా ప్రమాద బీమా సదుపాయం కల్పించామని,ఆ యూనియన్ అధ్యక్షుడు వేరే పార్టీ అయినా తాము మాత్రం కార్మికుల సంక్షేమం ముఖ్యమని భావించామని ఆయన చెప్పారు.వారి సమస్యను కుడుపూడి సత్తిబాబు తన దృష్టికి తీసుకు వచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు.టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించామని, ఇటీవల మృతి చెందిన ఒక కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్ము అందచేశామని, కుటుంబ పెద్దను కోల్పోయి బాధలో ఉన్న ఆ కుటుంబానికి ఈ బీమా నగదు కొంత ఊరట, ఆర్థిక భరోసా కల్పించిందని ఆయన చెప్పారు. టీడీపీలో సామాన్య కార్యకర్తకు పదవులు లభిస్తాయని అందుకు ఉదాహరణ కుడుపూడి సత్తిబాబు అని ఆయన అన్నారు.ఆన్లైన్ ఆటో యూనియన్ యాప్ రూపొందించిన కొండ రామచంద్రరావును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అభినందించారు.టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ కార్మికులకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీఎన్టీయూసీ కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని, యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ కార్మికులు గత వైసీపీ పాలనకు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనకు తేడా గమనించాలని కోరారు.అప్పుడు ఒక బిడ్డకు అమ్మ ఒడి నగదు జమ చేసేవారని కూటమి ప్రభుత్వం ఇంట్లో పిల్లలందరికీ తల్లికి వందనం పథకంలో నగదు జమ చేసిందని గుర్తు చేశారు.మధ్యాహ్న భోజనం కూడా నాణ్యతతో ఉందని ఆయన అన్నారు.తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే కార్మికులు ఇదంతా గమనించే ఉంటారని ఆయన అన్నారు.మేయరుగా ఆదిరెడ్డి వీరరాఘవమ్మ ఉన్న సమయంలో రాజమండ్రి నగరపాలక సంస్థ పాఠశాలల్లో చదివే పదోతరగతి విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధిస్తే వారిని ఉచితంగా ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ చదివించే ఆనవాయితీకి శ్రీకారం చుట్టారని,అది ఇప్పటికీ కొనసాగుతోందని కుడుపూడి సత్తిబాబు సంతోషం వ్యక్తంచేశారు.తనలాంటి సామాన్య కార్యకర్తకు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇప్పించారని,ఇది టీడీపీలోనే సాధ్యమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా యాప్ రూపొందించిన కె.రామచంద్రను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కుడుపూడి సత్తిబాబు, గన్ని కృష్ణ తదితరులు సత్కరించారు. సమావేశంలో టీడీపీ నాయకులు యర్రా వేణుగోపాల రాయుడు, నల్లం శ్రీనివాస్, ఉప్పులూరి జానకి రామయ్య,బుడ్డిగ రాధా, చాపల చినరాజు తదితరులు పాల్గొన్నారు.



**ది రాజమహేంద్రవరం ఆన్లైన్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**

**గౌరవ అధ్యక్షులు: కుడిపూడి సత్తిబాబు, అధ్యక్షుడు కొండ రామచంద్ర, ఉపాధ్యక్షులు: మడగల చిరంజీవి, కాండ్రకోట వాసు, కార్యదర్శి: టమటపు సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శి: సూరి దుర్గారావు, కోశాధికారి: నేమల శివ సత్యనారాయణ, ఎమర్జెన్సీ టీం హెడ్: నాయక్ జగపతి, బత్తిన మణికంఠ, అడ్వైజర్ : కాశీ విశ్వనాథరావు బెహరా, కమిటీ మెంబెర్స్: సాయి ఏలూరు, రిమ్మలపూడి బాలాజీ**

# చంద్రబాబు పాలనలో పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు



చిలకలూరిపేట, (చైతన్యరథం): ఆస్తులు, భూములు, ప్రాణాలు పోతాయన్న అభద్రతా భావం నుంచి ప్రజలందరూ సంతోషంగా తమపనులు చేసుకుంటూ హాయిగా జీవిస్తున్నారని, అందుకు కారణం ముఖ్యమంత్రి సమర్థ నాయకత్వమేనని, గత పాలకుల్లా ప్రజల్ని ఇబ్బందిపెట్టే విధానాలు, కక్ష సాధింపులు కూటమిప్రభుత్వంలో ఉండవని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా యడ్లపాడు మండలం సందెపూడి, జాలాది గ్రామాల్లో ప్రత్తిపాటి పర్యటించారు. జోరున వర్షం కురుస్తున్నా ఇళ్లకు వెళ్లి, ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. జాలాదిలో రూ.40లక్షల వ్యయంతో వేసిన మెటల్ రోడ్లు, సందెపూడిలో రూ.13లక్షలతో వేసిన సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క పింఛన్లకే చంద్రబాబు ఐదేళ్లలో రూ.1.75లక్షలకోట్లు వెచ్చిస్తున్నారన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై నిలవాలని, సందెపూడి తొలినుంచీ ఏకపక్షంగా టీడీపీకి పనిచేస్తోందని, గ్రామస్తులు చెప్పిన సమస్యల్ని తప్పక పరిష్కరిస్తానని, అభివృద్ధిపనుల్ని కూడా పూర్తిచేస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. అర్హులైన వారికి పింఛన్లు తప్పక అందిస్తామన్నారు. తల్లికి వందనంతో పాటు, ప్రతి బీద కుటుంబానికి దీపం-2 కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని, త్వరలోనే ఉచిత బస్ ప్రయాణంకూడా మహిళలకు అందుబాటులోకి రానుందన్నారు. చంద్రబాబు ఎప్పుడూ మహిళల సంతోషానికే ప్రాధాన్యత ఇస్తారని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వం ఏటా పింఛన్లకే రూ.34వేలకోట్లు చెల్లిస్తోందన్నారు. ఐదేళ్లలో కేవలం పింఛన్లకే రూ.1.75లక్షలకోట్లు వెచ్చిస్తోందన్నారు. మహాశక్తి పథకాన్ని పీ-4కు అనుసంధానించే ఆలోచనలో ప్రభుత్వముందన్నారు. నిరుద్యోగ భృతి కూడా త్వరలోనే అమల్లోకి వస్తుందన్నారు. ఇంటి స్థలం లేని అర్హులకు గ్రామాల్లో 3 సెంట్లు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు. రీసర్వే సమస్యలే జగన్ కు శాపంగా మారాయి.. కూటమి ప్రభుత్వం సంవత్సరంలో సమస్య పరిష్కరిస్తుంది.. రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల్ని ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల తడక సర్వేవల్ల ప్రతి రైతూ ఇబ్బందులు పడుతున్నాడని, గందరగోళంగా నిర్వహించిన భూముల రీసర్వేసమస్యలు ఇప్పటికీ రాష్ట్ర రైతాంగాన్ని పట్టిపీడిస్తున్నాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ఇంకా అవస్థలు పడేవారన్నారు. రాళ్లుమార్చడం..గట్లు తొలగించడం.. పాస్ పుస్తకాల్లో తప్పుల వంటి సమస్యలన్నీ సరిదిద్దడానికి సమయం పడుతుందన్నారు. రీసర్వేలో చేసిన తప్పులే జగన్ కు శాపంగా మారాయన్న ప్రత్తిపాటి.... మరో సంవత్సరంలో భూముల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే చెప్పారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. జగన్ అమ్మఒడి పేరుతో తల్లుల్ని మోసగించాడని, బటన్ నొక్కుడు ముసుగులో అన్నివర్గాలను దగాచేశాడని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అనుభవజ్ఞుడైన చంద్రబాబుకు ఎందుకు మద్ధతిస్తున్నారో ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. 76 ఏళ్లవయసులో చంద్రబాబు పడుతున్న కష్టం మనకోసమేనని అందరూ గ్రహించాలన్నారు. వైసీపీకి మద్ధతివ్వని ప్రతి కుటుంబాన్ని గతపాలకులు వేధించారని, ఆఖరికి ప్రజల ఆస్తులు..భూములు కూడా కాజేశారని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీ నాయకత్వం.. ముఖ్యమంత్రి ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, తప్పుడుకేసులతో వేధింపులకు పాల్పడటం లేదని, పార్టీలకు అతీతంగా వైసీపీవారికి కూడా పథకాలు అందిస్తున్నారన్నారు. ఏడాదిలో ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి రూ.1000కోట్ల అభివృద్ధి, సంక్షేమం ఫలాలు అందాయన్న ప్రత్తిపాటి, అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు అనే నిజాన్ని అందరూ గ్రహించాలన్నారు. గతపాలకులు రోడ్లపై గుంతలు పూడ్చలేదని, ఆఖరికి వాగుల్లో పూడిక కూడా తీయలేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, పోపూరి వెంకయ్య, అల్లూరు ప్రసాద్, బాబు, శివరామకృష్ణ, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి



## బొందులపాలెంలో ఇంటింటికీ టీడీపీ

### పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ ప్రచారం" కార్యక్రమంలో భాగంగా వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం బొందులపాలెం గ్రామంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. జీవీ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పారదర్శక పాలన ఆవశ్యకతపై ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "ప్రతి ఒక్కరికీ సుపరిపాలన ఫలాలు అందాలనేదే ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. దీనిలో భాగంగానే ఈ ఇంటింటి ప్రచారం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దూండి గణేశుని మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు

విజయవాడ, (చైతన్యరథం): విద్యాధరపురం, లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో దూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 72 అడుగుల భారీ గణనాథుని మూలవిరాట్ కు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఎటువంటి విఘ్నాలు జరగకుండా చూసుకోవాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొన్నారు. ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా ప్రతి ఏటా విద్యాధరపురం, లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో దూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో 72 అడుగుల భారీ గణనాధుని ప్రతిష్ట జరుగుతుంది. ఈ విగ్రహాన్ని పర్యావరణ, అనుకూల పదార్థాలతో తయారు చేయడం విశేషం. ఈ విగ్రహం చాలా పెద్దదిగా ఉండటంతో భారీ గణనాథుని చూడటానికి ప్రతి ఏటా భారీగా భక్తులు తరలివస్తారు.ఈ కార్యక్రమంలో దూండి గణేష సేవా సమితి కమిటీ సభ్యులు కొత్త ముక్తేశ్వర రావు, దర్శి సుబ్బారావు, గడ్డం రవి , సామా చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణంలో జగన్‌రెడ్డినీ జైలుకు పంపాలి

**30వేల మంది చావుకు కారణమైన గత పాలకులకు ఏం శిక్ష వేయాలి..?**

**పేదల రక్తతాగిన వారికి శిక్ష పడాల్సిందే మిథున్ రెడ్డేకాదు.. మిగిలిన సూత్రధారుల అరెస్టు తప్పదు**

**రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి**



విజయవాడ, (చైతన్యరథం): చీఫ్ లిక్కర్ను అమ్మి శ్రమజీవులు, పేదలు, బడుగు, బలహీనవర్గాల శ్రమను దోచుకుని వారిని అనారోగ్యాలపాలు చేసి, సుమారు 30వేల మందిని పొట్టనపెట్టుకున్న బాధ్యులందరికీ చట్టరీత్యా కఠినశిక్ష పడాల్సిందేనని, పేదల రక్తాన్ని తాగి కోట్లు కూడబెట్టుకున్న దుర్మార్గులకు సరైన శిక్ష వేయాలని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఆదివారం వైకాపా ఎంపి మిధున్రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో వీరంకి మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం, అవినీతి, అక్రమాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 3500 కోట్లు కొల్లగొట్టారని,30వేల మంది చావుకు కారణమయ్యారని, ఒక వ్యక్తి చనిపోతేనే న్యాయస్తానంలో యావజ్జీవ శిక్ష విధిస్తారని,అటువంటి 30వేల మంది చావుకు కారణమైన గతపాలకులకు ఏంశిక్ష వేయాలన్నారు. ఇటువంటి మీ పార్టీ ప్రజలకు, రాష్ట్రానికి అవసరమా అని వీరంకి నిలదీశారు. తాడేపల్లి ప్యాలెస్లో జరిగిన లిక్కర్ స్కామ్ దేశ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణమన్నారు. ఢిల్లీ స్కామ్ కన్నా ఇది పదిరెట్లు పెద్దదన్నారు. అయిదేళ్లపాటు వాగులు, వంకలు. గుట్టలు, శాండ్, ల్యాండ్, మైన్ ఇలా అన్నీ దోచుకున్న వారంతా పడిపోతున్నారని, మద్యం కుంభకోణంలో కీలకదారి, పాత్రధారి, సూత్రధారి మిదున్ రెడ్డి అరెస్టు కావటమే నిదర్శనమన్నారు. 2019లో నాటి సీఎం జగన్ మద్యం నిషేదం చేసిన తరువాతే ఎన్నికలకు వెళతానని చెప్పిన పెద్ద మనిషి అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారించారన్నారు. చీఫ్ లిక్కర్ తాగి సుమారు 30వేల మంది అభాగ్యులు మృతి చెందారన్నారు. లక్షలాది మంది కిడ్నీలు, లివర్లు చెడిపోయి తీవ్ర అనారోగ్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన సొమ్మును దోచేసారని, అక్రమ మద్యంతో పేదల రక్తమాంసాలను కొల్లగొట్టేశారని, మందుబాబుల జేబులకు చిల్లు పెట్టి లక్షలాది కోట్లు జేబులు నింపుకుని, మందుబాబుల ఒల్లు గుల్లచేశారంటూ దుమ్మెత్తిపోశారు. ఆలీబాబా దొంగల ముఠాలో ఒక్కొక్కరూ అరెస్టు అవుతున్నారని, పాత్రధారులు, సూత్రధారులు కటకటాలపాలు కాకతప్పదన్నారు. ఈ కుంభకోణంలో బిగ్ బాస్ కూడా త్వరలో అరెస్టు కాకతప్పదన్నారు. కేస్ మద్యానికి రూ.250లు తీసుకుని 3200 కోట్లు దోచుకున్నారని దుమ్మెత్తిపోశారు. ఎన్ఐపిఎల్ డిస్టర్లీ నుంచి తయారైన మద్యాన్ని డిపోలకు వెళ్లకుండా డైరెక్టుగా షాపులకు పంపి సొమ్ము చేసుకున్నారన్నారు. మేన్షన్ హౌస్ కంపెనీ నుంచి రూ. 240 కోట్లు దండుకున్నారన్నారు. మద్యం వ్యాపారంలో నాటి పాలకులు సొంత మనుషులను పెట్టుకుని మందుబాబులను దోచేసుకున్నారన్నారు. మద్యం కంపెనీల నుంచి ముడుపులు వసూలు చేసిన కీలక సూత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డి డొల్ల కంపెనీలను ఏర్పాటు చేసి హవాలా మార్గం ద్వారా సైఫ్ అహ్మద్, చాణక్య తదితరులు అవినాష్ రెడ్డి తదితరులు వేలాది కోట్లు విదేశాలకు పంపి అక్రమ మార్గాల్లో వ్యాపార కార్యకలాపాలు సాగించి కోట్లు సంపాదించేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇంత పెద్ద దోపిడీ జరగలేదంటే ఎంతో ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఆనాడు ఏ తప్పు చేయకపోయినా, ఏ ఆధారాలు లేకపోయినా టిడిపి అధినేత చంద్రబాబును 53 రోజులపాటు జైలు పెట్టిన దుర్మార్గులన్నారు. మద్యం కొనుగోలు సొమ్ము ఆన్లైన్లో తీసుకోకుండా లిక్విడ్ క్యాష్ రూపంతో తీసుకున్నారని, సదరు సొమ్ము తాడేపల్లి పాలెస్లో 312 రూమ్కు తరలించేవారని, అక్కడ కోట్లాది రూపాయలు పోగయ్యాక ఆ సొమ్మును బయటకు తలించి బుక్కసాలు నింపుకున్నారని ధ్వజమెత్తారు. ఈ రకంగా ఎన్నో విధాలు మద్యం బాబులు, ప్రియుల నుంచి ఆర్జించిన సొమ్మును ఇష్టారీతిన వ్యవహరించారని, తమకు ఎదురేదని, తమను ఎవరూ ఏమీ చేయలేరని, ప్రతిపక్షం లేకుండా చేశామని, కుప్పంలోనూ మేమే గెలుస్తామని ప్రగల్బాలు పలికిన నాయకులకు 2024లో ప్రజలు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యే తీర్పు ఇచ్చారన్నారు. లిక్కర్ స్కామ్లో ప్రధాన సూత్రధారుడు జగన్ను కూడా అరెస్టు చేయాలని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి డిమాండ్ చేశారు.

# నమ్మిన ప్రజలకు న్యాయం చేయడమే కూటమి లక్ష్యం

## మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

సూళ్ళూరుపేట, (చైతన్యరథం): నాయుడుపేటలో "ఇంటింటికి తెలుగుదేశం, సుపరిపాలనలో తొలి అడుగు 4.1" కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రజల ఆశలకు న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధికి నాంది పలికిన



కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు కేంద్రంతో చర్చలు జరుపుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా "తల్లికి వందనం, సామాజిక పింఛన్లు, ఉచిత గ్యాస్, అన్నా క్యాంటీన్లు, ఉచిత ఇసుక, మెగా డీఎస్సీ, ఉచిత బస్ సేవలు" వంటి హామీలను అమలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజల మద్దతును పొందిందని వెల్లడించారు. విద్యారంగంలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలతో పాటు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం విధించిన మొబైల్ యాప్ భారాన్ని ఉపాధ్యాయులపై నుండి తొలగించామని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాల అవకాశాలు రావడం గొప్ప విజయం అని, విశాఖలో ఉక్కు పరిశ్రమ, కడపలో జిందాల్ స్టీల్ ప్రాజెక్టులు, పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుల పురోగతితో రాష్ట్రమంతా అభివృద్ధిపథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ, నియోజకవర్గంలోని ఆరు మండలాల నేతలు, పట్టణ టిడిపి అధ్యక్షులు, గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉన్న టిడిపి ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

తూర్పు నాయుడుపాలెం, (చైతన్యరథం): ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్మార్వోలతో మంత్రి స్వామి విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రెవిన్యూ సమస్యలు,గ్రామాల్లో పారిశుద్ధ్యం,వీధి లైట్లు వంటి ప్రజా సమస్యలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా వెంటనే సమస్యలు పరిష్కరించాలి.రైతుల భూ సమస్యలు, ఆన్లైన్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పారిశుధ్యాన్ని పెంపొందించాలన్నారు. డ్రెయిన్లు, సైడ్ కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీయాలన్నారు. గ్రామాల్లోని అన్ని వీధుల్లో లైట్లు ఏర్పాటు చెయాలన్నారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి పేర్కొన్నారు.

# రాష్ట్రంలోనే అరుదైన విద్యాలయం

## పీఎన్ఎం జూనియర్ కళాశాలను ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రయోగాత్మకంగా స్థాపించానన్న ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు నగరంలో జెండావీధిలోని పీఎన్ఎం మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ కోసం విద్యార్థులు ప్రత్యేక గానం తయారుచేసి, ఆ గానంతో ఆయనకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గతేడాది అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులను మెమెంటో తో సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నా సొంత బిడ్డలు పలికినట్టు ఇక్కడి విద్యార్థులు స్వాగతం పలికారు అని అన్నారు. మన జీవితకాలంలో మరపురానిది బాల్యమేనని, ఇక్కడ కల్మషం లేని స్నేహం దొరుకుతుందని అన్నారు. ఈ వయసులో మీరు తీసుకునే చిన్న నిర్ణయం మీ జీవితాన్నే మార్చేస్తుందని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మీ జీవితంలో మీ తల్లిదండ్రులు గురువులే మీకు హీరోలని అన్నారు. ఆడబిడ్డలకు ఉన్నత చదువులు అందించాలన్న ఆలోచనతో కాలేజీని స్థాపించామని మంచి ఫలితాలు సాధించి 150 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 1500కు పెరిగే విధంగా కష్టపడాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి కాలేజీ మరొకటి లేదని దీనిని ప్రభుత్వం డిజైన్ చేయలేదని ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రయోగాత్మకంగా తీసుకొని తానే స్వయంగా కాలేజీను స్థాపించానని అన్నారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, నౌషాద్, జాఫర్, జమీర్, రబ్బానీ, అశ్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# కంచికి చేరిన జగన్‌రెడ్డి కథ

## మళ్లీ జైలుకెళ్ళే రోజులొచ్చాయి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జోష్యం



దర్శి, (చైతన్యరథ,): వేలకోట్ల ప్రజల సొమ్ము దోచుకొని దర్జాగా ఇతర దేశాలలో పెట్టుబడులు పెడుతూ తప్పించుకు తిరుగుతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లే రోజులు దగ్గరపడ్డాయని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిథున్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, కసిరెడ్డి, చెవిరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మోహిత్ రెడ్డి ఇలా ఆలీబాబా 40 దొంగల్లా జగన్ అండ్ టీం దాచుకొని దోచుకుని రాష్ట్రంలో ఉన్న ఖనిజ సంపద, లిక్కర్ సంపద, ఇలా ఆంధ్ర రాష్ట్రాన్ని ఐదేళ్లు వినాశనం చేశారని ఆమె విమర్శించారు. వీరందరూ ఒక్కొక్కరు జైలుకు వెళుతున్నారని నిన్న మిథున్ రెడ్డితో జగన్ రెడ్డి కథ కంచికి చేరిందని, ఇక జగన్ రెడ్డి జైలుకు వెళ్లక తప్పదని ఆమె స్పష్టం చేశారు. బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఈడీ కేసులు, సీబీఐ కేసుల్లో జగన్ రెడ్డి తప్పించుకోలేడని, జగన్ త్వరలో జైలుకెళ్లడం ఖాయమని ఆమె వివరించారు. కూటమి పాలనలో ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం చేస్తున్న కృషి చూస్తున్నారన్నారు. అది చూసి ఓర్వలేక కుంభకోణాలలో కూరుకుపోయి ఈడీ కేసులు, సిట్ కేసులు ఎదుర్కొంటున్న జగన్ అండ్ బ్యాచ్ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రజల్లో చర్చలు జరక్కుండా తప్పుచేసి తప్పించుకోవాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు.



తిమ్మారెడ్డిపల్లిలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



### కందుకూరు అభివృద్ధికి

# సేవకుడిలా పని చేస్తా

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన
## సుపరిపాలన తొలిఅడుగులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తను ఒక సేవకుడిగా పని చేస్తానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.

కందుకూరు పట్టణంలోని 27వ వార్డు విప్పగుంట రోడ్డులోని వినాయక స్వామి విగ్రహం వద్ద జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వార్డు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి వారికి ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకోవటానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు..

ప్రతి ఇంట్లో చదువుకునే పిల్లలకు తల్లికి వందనం పథకం వచ్చిందా లేదా, పెన్షన్ వస్తుంటే ఎంత వస్తుంది ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు..కందుకూరు ప్రజలు పనిచేసే వారికే పట్టం కట్టారని ఇవాళ మంచి ఫలితాలు చూస్తున్నారని రానున్న రోజుల్లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణంలో రోడ్ల వెడల్పు డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పట్టణ రూపురేఖలు మారబోతున్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు...వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చినచో వాటి పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని వార్డు ప్రజలకు ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు..గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా పోయిందని రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే జే టాక్స్ కట్టలేక పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లి పోయాయని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక యువ నాయకులు శ్రీ నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు శివ సూర్య, పార్టీ నాయకులు ఉన్నం వీరస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, తలమంచి బ్రహ్మయ్య, సవిడిబోయిన కృష్ణ, కొత్తకోట మహేష్, కొత్తకోట మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, తన్నీరు సుధాకర్, పాకల మాల్యాద్రి, గొర్రెపాటి రోశయ్య, మేడ మల్లికార్జున, దామా రాంబాబు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, రూబీ ఘట్టమనేని సుబ్బారావు, చుండూరి శ్రీను, పీలా శ్రీను, పొన్నగంటి వెంకటరావు, షేక్ రూబీ, ముప్పవరపు వేణు, యర్రా మసలయ్య, గుమ్మ శివ, తిరువల్లూరి హరి, దాసరి ప్రమోద్, సుదర్శి శ్యామ్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్

### అభివృద్ధి, సంక్షేమం, కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు మంత్రి సవిత

రొద్దం, (చైతన్యరథం): అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి సవిత తెలిపారు. దందేపల్లి క్రాస్ నుండి నెల్లూరు 1 కోటి 14 లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన బీటీలను పరిశీలించారు. నల్లూరు నుంచి కల్లుకుంట వెళ్లే పెన్నా నది పై 4 కోట్ల 40 లక్షల రూపాయలు నిధులతో జరుగుతున్న కాజ్‌వే పనులను పరిశీలించారు. అనంతరం పెద్దగువ్వలపల్లి గ్రామము నుండి కల్లుకుంట క్రాస్ వరకు 75 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్ పనులని పరిశీలించారు. %ణ=% కొట్టాల గ్రామంలో 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులతో జరుగుతున్న బ్రిడ్జ్ పనులను స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి సవిత గారు .సందర్భంగా గుత్తేదారులను త్వరిత గతిన నాణ్యతమైన పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు .మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామని మంత్రి తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నరని, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే అన్ని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా,ఇచ్చిన మాట ప్రకారం గానే 4,000 రూపాయలు పెన్షన్ కోడి కూయకముందే లబ్ధిదారులకు ఇస్తున్నామని ,ఇచ్చిన మాట ప్రకారం గానే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇంటికి వచ్చి చేరుతున్నాయన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టామని ,రొద్దం మండల వ్యాప్తంగా 44 గోకుల షెడ్లు నిర్మించామని, త్వరలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని మంత్రి సవిత తెలిపారు,%వీజీ% స్కూల్ నిర్మాణానికి 20 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి పనులు జరుగుతున్నాయని ,పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ పున: ప్రారంభించి 5 రూపాయల కే పేదవాడి కడుపు నింపుతున్నామన్నారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన కరెంటు అందించడం దొడగట్టలో సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తీ అయ్యిందని త్వరలోనే ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# కార్యకర్తలకు అండగా టీడీపీ

### పరామర్శించిన మంత్రి సవిత భరోసా

పెనుకొండ, (చైతన్యరథం) రొద్దం మండలం దొడగట్ట గ్రామానికి చెందిన ఉప్పర తిమ్మయ్య, ఉప్పర పాపమ్మ, వడ్డే అంజనమ్మ గత నెల రోజుల క్రితం దేవాలయముకు వెళ్లి పరిగి హైవే ధనాపురం క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది, తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా మంత్రి సవిత వారి ఇంటికి వెళ్లి కుటుంబాలను పరామర్శించారు. అధైర్యపడకండని, అండగా ఉంటామని ఆర్థిక సహాయము అందచేశారు. రొద్దం మండల తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు.వారి ఇంటికి వెళ్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రొద్దం మండలం కోగిర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అంజినప్ప అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించారు.

## కోనాయపాలెంలో ఇంటింటికీ టీడీపీ

### ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

చందర్లపాడు, (చైతన్యరథం): మండలంలోని కోనాయపాలెం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య, గ్రామ సర్పంచ్ కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో సాధించిన విజయాలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ అనేక విజయాలను సాధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు స్థిరమైన పాలన అందిస్తోందని ఆమె పేర్కొన్నారు.'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ద్వారా, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను సౌమ్య గారు ప్రజలకు వివరించారు. ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాలు, ఆరోగ్య సేవలు, మరియు గ్రామీణాభివృద్ధి వంటి కీలక అంశాలపై దృష్టి సారించిన ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో నిరంతరం కృషి చేస్తామని తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా తెలియజేశారు.



# మిథున్‌రెడ్డి అరెస్ట్‌తో వారి ఆత్మలు శాంతిస్తాయి

### సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, (చైతన్యరథం): వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుతో గత ఐదేళ్లలో కల్తీ మద్యం తాగి చనిపోయిన వారి ఆత్మలు శాంతించాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 18వ డివిజన్ గుల్జారుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. నగరంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. సంక్షేమ పథకాలపై అన్ని చోట్ల ప్రజల నుంచి వర్షం వ్యక్తం అయింది. కొన్ని చోట్ల సమస్యలు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి సంతకం తోనే ఐదు కీలక హామీలు నెరవేర్చారన్నారు. గతంలో అబద్ధాలు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చే రాష్ట్రాన్ని నాశనం చేసి పెట్టి పోయారన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి గాడిలో పడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ వలన 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు 8.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. సూపర్ సిక్స్ లో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా పథకాన్ని కూడా ఈ నెలాఖరులోపు అమలు చేస్తామన్నారు. నగరంలో తాను అభివృద్ధి చేస్తుంటే మాజీ ఎమ్మెల్యేతో పాటు మేయర్ విమర్శలు చేస్తున్నారన్నారు. ఏడాది కాలంలో కనీసం ఒక చిన్న డ్రైనేజీ కూడా తీయని నాయకులు మా గురించి విమర్శలు చేస్తున్నారన్నారు. చివరకు కోవిడ్ ని కూడా అడ్డం పెట్టుకొని అక్రమంగా దోచుకున్నారన్నారు. ఏడాది కాలంలోనే 118 కోట్ల రూపాయలతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. మరోవైపు మిథున్ రెడ్డి అరెస్టుపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. గత ఐదేళ్లలో నాసిరకం మద్యంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడానికి వైసీపీ నాయకులు కారణమయ్యారన్నారు. అందుకే ఒక్కొక్కరుగా అరెస్ట్ అవుతున్నారన్నారు. నాసిరకం మద్యం తాగి చాలామంది చనిపోయారని మహిళల తాళిబొట్లు తెంచిన కర్కసులు వైసిపి నాయకులు అంటూ దగ్గుపాటి విమర్శించారు. మిథున్ రెడ్డి అరెస్టుతో వారంతా సంతోషంగా ఉన్నారని అయితే వారు తిన్న అవినీతి సొమ్మును కక్కించి మా కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారన్నారు. కచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ నాయకులు ముస్తాక్, ఖలందర్, హసీనా, సికిందర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నూర్ మహమ్మద్, టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణి రవి, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు చేపల హరి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి నాయకులు పోట్ల రవి, దాడి మల్లికార్జున, దాడి శ్రీనివాస్ చౌదరి, మల్లెల దుర్గేష్, దాడి రమేష్, నరేంద్ర చౌదరి, ఈడీగ నాగభూషణ, వడ్డే భవాని, రమాదేవి, కరణం ప్రతాప్, అంజి, శ్రీనివాస్ గౌడ్, డిష్ ప్రకాష్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తప్పు చేసిన ఎవరికైనా శిక్ష తప్పదు

మదనపల్లె, (చైతన్యరథం): వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్‌తో వైసీపీ పాలనలో కల్తీ మద్యం తాగి చనిపోయిన వారి కుటుంబాలన్నీ హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు అన్నారు. ఆదివారం నాడు రాజంపేట టీడీపీ కార్యాలయంలో రాయలసీమ జనసేన కన్వీనర్ రాందాస్ చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ.... పెద్దిరెడ్డి కుటుంబ అక్రమాలన్నీ ఒక్కోటి బయటకు వస్తున్నాయి. గత 5 ఏళ్ళు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం చేయని అక్రమాలు, అరాచకాలు లేవు. ఇవాల మిథున్ రెడ్డి జైలు కెళ్ళారు, రేపు పెద్దిరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డిలు కూడా జైలుకెళ్లక తప్పదు. కూటమి ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలకు పాల్పడం లేదు. తప్పు చేసిన ఎవరికైనా చట్ట ప్రకారం శిక్ష తప్పదని అన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ జంగాల శివరామ్, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు, కాశీ శ్రీరామ్, ఎస్టీ సెల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు మూడే పిల్ల స్వామి నాయక్, బీజేపీ నాయకులు బండి ఆనంద్, మఠం కిరణ్, తెలుగు యువత నాయకులు అరుణ్ నాదెండ్ల, మహబూబ్ ఖాన్, బండి అమర, పసుపులేటి వర ప్రసాద్, కొత్తిళ్ల చంటి, వాసు, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చిన బాబు



# నేటి నుంచే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- -సజావుగా జరిగేందుకు సహకరించండి
- -ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానమిస్తాం
- -ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు సిద్ధం
- -ట్రంప్ వ్యాఖ్యలపైనా జవాబు చెబుతాం
- -అఖిలపక్ష నేతలకు కిరణ్ రిజిజు విజ్ఞప్తి





న్యూఢిల్లీ: పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో ఆదివారం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సందర్భం గా ఆయా పార్టీల నేతలను ఆయన కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావే శాలు సజావుగా సాగేందుకు కేంద్రం ప్రయత్ని స్తుందని వెల్లడించా రు. అందులో భాగంగా ఆపరేషన్ సింధూర్‌తో సహా ప్రతిపక్షాలు లేవనెత్తే అన్ని కీలక అంశాలకు కేంద్రం సమాధానమిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని సైతం ఈ సమావేశాల్లో ప్రవేశ పెడుతున్నట్లు తెలి పారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానమిస్తుందన్నారు. ఆపరేషన్ సిం ధూర్ నిలిపివేయడానికి తానే కారణమంటూ అమెరికా అధ్యక్షు డు డోనాల్డ్ ట్రంప్ పలుమార్లు స్వయంగా ప్రకటించారు. ఈ అంశంపై సైతం సభలో చర్చిస్తామని వెల్లడించారు. ఈ సమావే శాల్లో ప్రధాని నరేంద్ర మోదీ సైతం పాల్గొంటారని చెప్పారు. ఇక ఈ వర్షాకాల సమావేశాల్లో ఆమోదం కోసం 17 బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ పద్ధతులు, విలువలు తగ్గకుండా.. ఈ సమావేశాల్లో చర్చలు నిర్వహించడానికి తాము సిద్ధం గా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ అఖిలపక్ష సమావేశం నిర్మాణాత్మకంగా జరిగిందన్నారు. ఈ సమావేశానికి 51 రాజకీయ పార్టీలకు చెందిన 54 మంది నేతలు పాల్గొన్నారని వివరించారు. ఆ జాబితాలో ఎన్డీయే, ఇండియా బ్లాక్‌తోపాటు స్వతంత్ర ఎంపీలు సైతం హాజర య్యారన్నారు. ఈ వర్షాకాల సమావేశాలు ఆగస్ట్ 21వ తేదీతో ముగియనున్నాయి.

# విమాన ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ కథనం

- ◆ఒక్క సెకన్ తేడా ప్రచారం తప్పు
- ◆ఏవియేషన్ ఎక్స్‌పర్ట్ ఆగ్రహం



న్యూఢిల్లీ: విమాన ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనానికి .. ప్రమాదానికి మధ్య లెక్కలు సరిపోవటం లేదని ఏవియేషన్ ఎక్స్ పర్ట్ క్యాప్టన్ ఈషన్ ఖలీద్ తెలిపారు. ఒక సెకన్ తేడా మీడియా ప్రచారం తప్పని తేలుస్తుం దన్నారు. ఆయన ఓ జాతీయ మీడియా తో పలు కీలక విషయాలు చెప్పారు. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 171 విమాన ప్రమాదంపై అమెరికాకు చెందిన వాల్ స్ట్రీట్ జర్నల్ సంచలన కథనం రాసిన సంగతి తెలిసిందే. సీనియర్ పైలట్ కారణంగానే ప్రమాదం జరిగిందని రాసింది. ఆయనే ఫ్యూయల్ స్విచ్‌లు ఆపేశాడని బాంబు పేల్చింది. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ఏవియేషన్ ఎక్స్‌పర్ట్ క్యాప్టన్ ఈషన్ ఖలీద్ తప్పుబట్టారు. ఒక్క సెకన్ తేడా మీడియా ప్రచారం తప్పని తెలు స్తుందన్నారు. 'విమాన ప్రమాదంపై జరుగుతున్న ప్రచారాన్ని తుడిచిపెట్టే ఓ లెక్క చెబుతాను. మొత్తం ప్రమాదం 42 సెకన్లలో జరిగింది. కేవలం ఒకే ఒక సెకన్ తేడాతో రెండు ఫ్యూయల్ స్విచ్‌లు ఆఫ్ అయ్యాయి. అలా చేయాలంటే కాక్‌పిట్‌లో కూర్చున్న మనిషి అత్యంత వేగంగా తన చేతి వేళ్లను కదిలించాలి. కేవలం 500 మిల్లీ సెకన్లలో రెండిటిని ఆఫ్ చేయాలి. అప్పుడే రెండు కూడా ఒకే సెకన్‌లో ఆఫ్ అవుతాయి. ప్రచారంలో ఉన్న దాని ప్రకారం.. ఫ్యూయల్ స్విచ్‌లు ఎందుకు ఆపావని ఓ పైలట్ అడిగా డు. ఇంకో పైలెట్ తనకు తెలీదని అన్నాడు. ఒక వేళ పైలట్ ఫ్యూయల్ స్విచ్‌లు ఆఫ్ చేసి ఉంటే.. తిరిగి వాటిని ఆన్ చేయడా నికి 10 సెకన్లు ఎందుకు టైం తీసుకున్నాడు. ఒక వేళ ఓ పైలట్ చావడానికి వాటిని ఆఫ్ చేసి ఉంటే.. బతకాలనుకున్న మరో పైలట్ ఎందుకు వాటిని అత్యంత వేగంగా ఆన్ చేయలేక పోయాడు. ఎలక్ట్రికల్ సిగ్నల్స్ కారణంగా ఫ్యూయల్ ఆగిపోయి ఉంటుంది. అందుకే అవి మళ్లీ యథాస్థానానికి రాలేదు. అందుకే విమానాన్ని మళ్లీ రీస్టార్ట్ చేయాలని చూశారు. కానీ, కుదరలేదు. ప్రమాదం జరిగింది' అని అన్నారు.

## ఆసుపత్రిలో మంత్రి తనయుడి తనిఖీలు వివాదాస్పదం

ఝార్ఖండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ తనయుడు రాంచీలోని ఓ ఆసుపత్రిని తన స్నేహితులతో కలిసి సందర్శించడం వివాదానికి దారి తీసింది. అక్కడ సేవలు సరిగా ఉన్నాయా అంటూ రోగులను ప్రశ్నించడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రిలో మంత్రి తనయుడు తనిఖీలు నిర్వహిస్తు న్నారా అంటూ ప్రతిపక్షా లు అగ్గిమీద గుగ్గిలమవుతున్నాయి. మంత్రి తనయుడు క్రిష్ అన్సారీ ఇన్‌స్టా హ్యాండిల్ ఈ వీడియో కనిపించింది. ఈ వీడియోలో అతడు తన స్నేహితులతో కలిసి ఆసుపత్రి గదుల్లో తనిఖీ నిర్వహించాడు. 'మీకేమైనా ఇక్కడ ఇబ్బం దులు ఎదురవుతున్నాయా? ఏమైనా ఇబ్బంది ఉంటే ఆ వివరాలు షేర్ చేయండి' అని అడగడం కనిపించింది. 'ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పండి, మంత్రిగారి పెద్ద కుమారుడు వచ్చారు' అని అతడి స్నేహితుడు సూచించ డం కూడా వీడియోలో రికార్డయ్యింది. ఈ వీడియో వైరల్ కావడంతో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు అగ్గిమీద గుగ్గిల మయ్యాయి. ఏ హోదాతో మంత్రి తనయుడు ఆసుపత్రి లో తనిఖీలు నిర్వహించాడంటూ నిలదీశాయి. మౌలిక వసతులపై దృష్టి సారించకుండా రీల్స్ రికార్డు చేయడంలో మంత్రి తనయుడు బిజీగా కనిపించాడని బీజేపీ అధికార ప్రతినిధి అజయ్ షా విమర్శలు గుప్పించారు. ఇక తన తనయుడిపై వస్తున్న విమర్శలపై మంత్రి అన్సారీ ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ లక్ష్యాలతో చేస్తున్న ఈ విమర్శలు నిరాధారం, అర్థరహి తమని తేల్చి చెప్పారు. తన టీచర్ తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరితే పరామర్శించేందుకు వెళ్లారని ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

# ఆధార్‌లో సమూల మార్పులు

- ❑ వివరాల్లోంచి తండ్రి/భర్త పేరు తొలగింపు
- ❑ పుట్టిన తేదీకి బదులు పుట్టిన సంవత్సరం మాత్రమే!
- ❑ యూఐడీఏఐ ఉత్తర్వులు.. ఇప్పటికే అమల్లోకి




ఢిల్లీ: ఆధార్‌లో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. మొబైల్ సిమ్, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్టు, ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాలు.. ఇలా ఎన్నో అవసరాలకు గుర్తింపుగా తీసుకునే ఆధార్ కార్డులపై ఇక నుంచి తండ్రి/భర్త పేరు ఉండదు. ఆధార్‌లో పేరు కింద ఉండే ఈ వివరాలను తొలగిం చారు. నిజానికి మొదట్లో తండ్రి/భర్త పేరు అని ఉండేది. తర్వాత కేరాఫ్ అని మార్చారు. ఇప్పుడు పూర్తిగా తొలగిస్తూ 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ)' నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి కొత్త ఆధార్ నమోదులో తండ్రి/భర్త వివరాలు సమర్పిం చాలని కోరబోమని యూఐడీఏఐ తెలిపింది. అలాగే పుట్టినతేదీకి బదులు ఇకనుంచి కేవ లం పుట్టిన సంవత్సరాన్నే నమోదు చేస్తారు. దీనికి సంబంధించి యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త మార్పులను గతంలోనే పేర్కొన్నగా.. ఈ నెల 18 నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే తండ్రి/భర్త పేరు ఉన్న ఆధార్ కార్డుల ను అప్‌డేట్ చేస్తే ఆ పేర్లు తొలగించబడతాయి. అలాగే పుట్టినతేదీ స్థానంలో పుట్టిన సంవత్సరం మాత్రమే వస్తుంది. 18 ఏళ్లలోపు ఉండే పిల్లల (మైనర్ల) ఆధార్‌లోనే మాత్రమే కేరాఫ్ స్థానంలో వారి తండ్రి పేరు ఉంటుంది. ఈ మార్పులు అమలులోకి వచ్చాయి.

# మళ్లీ మా నాన్నే సీఎం

### నితీష్ తనయుడు నిషాంత్‌కుమార్

పాట్నా: త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, తన తండ్రి నితీష్‌కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆయన కుమా రు డు నిషాంత్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు నితీష్ ఎంతో చేశారని, ప్రజలు ఎన్డీయేను గెలిపించి మరోసారి ప్రజాసేవ చేసే అవకాశం ఆయన కల్పిస్తారని పాట్నాలో ఆదివా రం మీడియాతో మాట్లాడుతూ నిషాంత్ చెప్పారు. 'మళ్లీ మా నాన్నగారే సీఎం అవుతారు. ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటు చేస్తుం ది. మేము గట్టి మెజారిటీతో గెలుస్తాం. గత 20 ఏళ్లుగా ఆయన చేసిన సేవలు, పనులకు గుర్తింపుగా మరోసారి నితీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారనే నమ్మకం నాకుంది' అని నిశాంత్ తెలిపారు. కాగా ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# మహిళలే మహారాణులు

### దేశంలో 76,000కి పైగా స్టార్టప్స్ నిర్వహణ

దేశంలో పురుషులే కాదు మహిళల్లో కూడా వ్యాపారం చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ విషయా న్ని ఇటీవల కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ప్రకటించారు. ఈ క్రమంలో దేశంలో దాదాపు 76 వేల స్టార్టప్‌లు ఇప్పుడు మహిళలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిలో చాలా వరకు టైర్ 2, టైర్ 3 నగరాల నుంచి ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మహిళలు, యువత శక్తివం తంగా ఉండటం వల్ల 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం నాలు గు ముఖ్యమైన అంశాల చుట్టూ పాలనను విస్తరించిందని అన్నారు. వాటిలో పేదలు, రైతులు, యువత, మహిళలు ఉన్నట్లు తెలిపారు. మహిళా కేంద్రీకృత పాలన వ్యక్తులను శక్తివంతం చేయడమే కాకుండా, సమాజాన్ని పునర్నిర్మి స్తుందని వెల్లడించారు. ఇదే సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇప్పుడు సంస్థాగత నాయకత్వంగా రూపాంతరం చెందాయని వెల్లడించారు.

# కామిక్స్ పుస్తకాల్లో కొకెయిన్ స్మగ్లింగ్

### బెంగళూరు ఎయిర్‌పోర్టులో నిందితుడి అరెస్టు




బెంగళూరు: కామిక్స్ పుస్తకాల్లో కొకెయిన్‌ను దాచి స్మగ్లింగ్‌కు యత్నించిన ఓ వ్యక్తి బెంగళూరు ఎయిర్ పోర్టులో దొరికిపోయాడు. అతడి నుంచి ఏకంగా రూ.40 కోట్ల విలువైన కొకెయిన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నా రు. దోహా నుంచి బయలుదేరిన అతడు జూలై 18న ఉదయం బెంగళూరు ఎయిర్‌పోర్టుకు వచ్చిన సమయం లో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారంతో రంగం లోకి దిగిన డీఆర్ఐ అధికారులు అతడిని తనిఖీ చేశారు. నిందితుడి వెంట ఉన్న కామిక్స్ పుస్తకాలు అనుమానా స్పదంగా కనిపించాయి. ఉండవలసిన దానికంటే అధిక బరువు ఉన్న పుస్తకాలను సిబ్బంది తనిఖీ చేయగా నిందితుడి బండారం బయటపడింది. పుస్తకం కవర్స్‌లో ఎవరికీ అనుమానం రాకుండా తెల్లటి పౌడర్‌ను దాచి తరలించేందుకు నిందితుడు ప్రయత్నించినట్లు గుర్తించా రు. అనంతరం దీన్ని పరీక్షించగా అది కొకెయిన్ అని తేలింది. మొత్తం 4,006 గ్రాముల కొకెయిన్‌ను నిందితు డు తీసు కొచ్చాడని డీఆర్ఐ వర్గాలు తెలిపాయి. అంతర్జా తీయ మార్కెట్‌లో దీని విలువ రూ.40 కోట్లుగా ఉండొచ్చ ని పేర్కొన్నాయి. ఈ క్రమంలో పోలీసులు నిందితుడిని ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్టు చేశారు. అనంత రం కోర్టు అతడికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

# 5 యుద్ధ విమానాలు కూలాయి

❑ నా వల్లే యుద్ధం ఆగింది ❑ భారత్-పాక్ ఘర్షణలపై ట్రంప్ వ్యాఖ్యలు



పహల్గాం ఉగ్రదాడి తర్వాత 'ఆపరేషన్ సిందూర్'తో భారత్.. దానికి ప్రతీకారంగా పాకిస్థాన్ చేసిన దాడుల్లో 5 యుద్ధ విమానాలు కూలిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన జోక్యంతోనే ఇరుదేశాల మధ్య వివాదం సమసిందని పునరుద్ఘాటించారు. ట్రంప్ జోక్యం వార్తలను భారత్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే! అయితే, తానే యుద్ధాన్ని ఆపానని, గడిచిన ఆర్నెల్లలో ఎన్నో ఘర్షణలను అడ్డుకున్నట్లు ట్రంప్ తాజాగా మళ్లీ ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూలినట్లు చెబుతున్న ఐదు యుద్ధ విమానాలు ఏ దేశానికి చెందినవనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. శుక్రవారం రాత్రి ట్రంప్ తన అధికారిక నివాసం(వైట్‌హౌస్)లో రిపబ్లికన్ సెనేటర్లకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "భారత్-పాక్ ఘర్షణలో 4-5 యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఐదు అని నాకు గుర్తుంది. అవి రెండూ (భారత్, పాక్) అణ్వాయుధ దేశాలు. పరిస్థితి జటిలంగా మారుతుండడంతో మేం వాణిజ్యం ద్వారా సమస్యను పరిష్కరించాం" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది.

దీనిపై ప్రధాని మోదీ పార్లమెంట్ సాక్షిగా స్పష్టతనివ్వాలని డిమాండ్ చేసింది. "మోదీ జీ.. ఆ ఐదు విమానాల సంగతేంటి?" అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "పార్లమెంట్ సమావేశాలకు రెండ్రోజుల ముందు.. మళ్లీ ట్రంప్ మిసైల్ పేలింది. ట్రంప్ ఈ అంశంపై మాట్లాడడం ఇది 24వ సారి" అని జైరామ్ అన్నారు.

# చైనాను వణికిస్తున్న మరో వ్యాధి

**చికెన్ గున్యాతో ఆసుపత్రులు ఫుల్**

**కొవిడ్ తర్వాత ఏకంగా..**



చైనాలోని వుహాన్‌లో మొదలైన కొవిడ్ మహమ్మారి.. ప్రపంచాన్ని ఎంతలా వణికించిందో అందరికీ తెలిసిందే. ఎంతో మంది ప్రాణాలు తీయడమే కాకుండా.. కొన్ని లక్షల మంది ఉద్యోగాలు కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చింది. అప్పటి నుంచి ఎక్కడ ఏ వ్యాధి బయటపడినా.. దాని మూలాలు చైనాలోనే కనిపిస్తున్నాయి. తాజాగా, చైనా వాసులను మరో ప్రాణాంతక వ్యాధి పట్టిపీడిస్తోంది. అదే చికున్ గున్యా. ఈ వ్యాధితో అక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. దక్షిణ చైనా షెన్‌జెన్ పరిధి ఫోషాన్ నగరంలోని ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోయాయట. దీంతో ఎక్కువ మంది రోగులకు వసతులు కల్పించడంలో సమస్యలు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది. రోజు రోజుకూ చికున్ గున్యా కేసులు పెరిగిపోతున్నాయని స్థానిక మీడియా ద్వారా సమాచారం అందుతోంది. మరోవైపు చైనా ఆరోగ్య మంత్రిత్వ శాఖాధికారులు అలెర్ట్ అయ్యారు. ఫోషాన్‌లోని షుండే, నాన్‌హై జిల్లాల్లో శనివారం ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారట. ఇళ్లు, పరిసరాల్లో వారాంతంలో పారిశుధ్య పనులు చేపట్టాని, దోమలు చేరకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిస్తున్నారు.

**ఏయే ప్రాంతాల్లో ఎఫెక్ట్ ఉందంటే..**

షుండేలో జూలై 8న మొదటి కేసు నమోదైందని స్థానిక ఆరోగ్యాధికారులు చెబుతున్నారు. శుక్రవారం నాటికి షుండే వ్యాప్తంగా మొత్తం 1161 కేసులు నమోదైనట్లు తెలిసింది. ఈ కేసుల్లో ఎక్కువ భాగం బీజియావో, లెకాంగ్, చెన్‌కున్ పట్టణాల్లో నమోదైనట్లు తెలుస్తోంది. అలాగే నాన్హై జిల్లాలో 16 కేసులు, చాంచెంగ్ జిల్లాలో 22 కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు హాంకాంగ్‌లో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. హాంకాంగ్‌లో చివరిసారిగా 2019లో చికున్ గున్యా కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఆ ఏడాది 11 కేసులు, 2018లో రెండు, 2017లో ఒకటి, 2016లో ఎనిమిది కేసులు నమోదయ్యాయి.

# మంటల్లో ఫెర్రీ..

**సముద్రంలోకి దూకిన ప్రయాణికులు**

జకార్తా: ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో ఆదివారంనాడు ఘోర ప్రమాదం జరిగింది. సుమారు 300 మందితో వెళ్తున్న ఫెర్రీ మంటల్లో చిక్కుకో వడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో పలువురు హాహాకారాలు చేస్తూ నీటిలోకి దూకారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు స్థానిక మత్స్యకారుల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద వివరాల ప్రకారం, 'కేఎం బార్సిలోనా 5' ఫెర్రీ టెలిజ్ ద్వీపం నుంచి మనడో పోర్టుకు వెళ్తుండగా స్థానిక కాలమానం మధ్యాహ్నం 1.30 గంటలకు ఫెర్రీలో మంటలు చెలరేగాయి. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు సముద్రంలోకి దూకారు. ప్రమాదంలో ముగ్గురు మరణించగా, సుమారు 260 మందిని సహాయక బృందాలు కాపాడినట్లు ప్రావిన్షియల్ సెర్చ్ అండ్ రెస్క్యూ కార్యాలయ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, జాడ తెలియకుండా పోయిన ప్రయాణికుల కోసం గాలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉన్నాయని వివరించారు.



# గాల్లో ఉండగానే మంటలు

**అమెరికా విమానం వీడియో వైరల్**



విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయి గాల్లో ఉన్న సమయంలో ఇంజిన్ నుంచి మంటలు చెలరేగడంతో ఓ విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అమెరికాలోని లాస్‌ఏంజెలెస్ నుంచి అట్లాంటాకు వెళ్తున్న డెల్టా ఎయిర్‌లైన్స్ విమానంలో ఈ ప్రమాదం సంభవించింది. అయితే పైలెట్లు చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో ప్రమాదం తప్పింది. విమానం ఇంజిన్‌లో నుంచి మంటలు వస్తున్న ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లాస్‌ఏంజెలెస్ నుంచి అట్లాంటాకు బయల్దేరిన డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 767-400 విమానంలో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సమస్య తలెత్తింది. విమానం గాల్లో ఉం డగానే ఎడమ వైపు ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే పైలెట్లు అప్రమత్తమై విమానాశ్రయ సిబ్బందికి సమాచారం అందించారు. విమానాన్ని వెనక్కి మళ్లించి లాస్‌ఏంజెలెస్ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. అప్పటికే విమానాశ్రయంలో సిద్ధంగా ఉన్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# రష్యాలో 7.4 తీవ్రతతో భూకంపం

**- సునామీ హెచ్చరికలు**

మాస్కో: రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పానికి, హవాయిలోని కొన్ని ప్రాంతాలకు పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు సూచనలు జారీ చేశారు. భూకంప కేంద్రం పెట్రోపావ్లోవ్స్- కామ్చట్కా నగరానికి తూర్పున 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహా సముద్రంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనికి ముందు దాదాపు గంట సమయంలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిల్లో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.

**20 ఏళ్లుగా కోమాలో ఉన్న**

# సౌదీ రాకుమారుడి కన్నుమూత



ఇరవై ఏళ్లుగా కోమాలో ఉన్న సౌదీ అరేబియా రాకుమారుడు అల్ వాలిద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ కన్నుమూశారు. స్లీపింగ్ ప్రిన్స్‌గా పేరు పడ్డ ఈ రాకుమారుడి మరణంతో సౌదీ రాజకుటుంబం శోకసంద్రంలో కూరుకుపోయింది. సౌదీ రాజ కుటుంబంలో ప్రముఖుడైన ప్రిన్స్ ఖలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ పెద్ద కుమారుడు ప్రిన్స్ వాలిద్. ఆయన 1990లో జన్మించారు. బ్రిటన్‌లో ఓ మిలిటరీ కాలేజీలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలయ్యారు. అప్పటికి ఆయన వయసు 15 ఏళ్లు. వెంటనే ఆయనకు అత్యాధునిక వైద్యసాయం అందించినా ఆరోగ్యం మెరుగుపడలేదు. కోమాలోకి జారిపోయిన ఆయన ఆ తరువాత 20 ఏళ్ల పాటు అదే స్థితిలో కొనసాగారు. లండన్, స్పెయిన్‌కు చెందిన ప్రముఖ వైద్యులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరకు ఆయనను రియాద్‌లోని కింగ్ అబ్దుల్ అజీజ్ మెడికల్ సిటీకి తరలించి చికిత్స కొనసాగించారు. నిరంతర వైద్య పర్యవేక్షణలో లైఫ్ సపోర్టుపై ఉంచి చికిత్స అందించారు. ఏదోక అద్భుతం జరిగిన ఆయన కోమాలోంచి బయటపడతారని కుటుంబసభ్యులు కొన్నేళ్ల పాటు ఎదురు చూశారు. అప్పుడప్పుడు రాకుమారుడి చేతులు, కాళ్లల్లో చలనం కనిపిస్తే రాజకుటుంబం సంబరపడిపోయేది. ఏదోక రోజు ఆయన కోలుకుంటారని భావించేది. గాఢనిద్రలో ఉన్నట్టు కనిపించే రాకుమారుడి ఫొటోలు నెట్టింట వైరల్ కావడంతో ఆయనకు స్లీపింగ్ ప్రిన్స్‌గా పేరొచ్చింది. అయితే, తాజాగా రాకుమారుడు కన్ను మూయడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో కూరుకుపోయారు. తనయుడి మరణంపై విచారం వ్యక్తం చేస్తూ తండ్రి ప్రిన్స్ ఖలీద్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# చిక్కుల్లో కంపెనీ సీఈవో

లేడీ హెచ్‌ఆర్ ఛీఫ్‌తో ఎఫైర్ ఆస్ట్రోనమర్ కంపెనీ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆండీ బైరన్ కొంపముంచింది. కంపెనీ యాజమాన్యం ఆయనకు ఊహించని షాక్ ఇచ్చింది. ఆండీపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. అందులో భాగంగా ఆండీ, క్రిస్టిన్ కాబోట్ వ్యవహారంపై దర్యాప్తుకు ఆదేశించింది. అంతేకాదు దర్యాప్తులో నిజానిజాలు తేలేవరకు విధులకు హాజరుకావద్దని ఆండీకి తేల్చి చెప్పింది. ఆండీని లీవ్ మీద ఇంటికి పంపించేసింది. కంపెనీ కో ఫౌండర్, ఛీఫ్ ప్రాడక్ట్ ఆఫీసర్ పెటె డీజాయ్ తాత్కాలిక సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు కంపెనీ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.